కొడుకు రాకకోసం ఎదురుచూస్తున్న ఆ తల్లి నిరీక్షణ ఫలించిందా?

# ఎరుపెక్కిన తెల్లగులాబి

శ్రీదేవిరెడ్డి తంగెళ్ల కథ

ఆ రోజు...!

4.10.1994 మంగళవారం!

మహబూబ్‌నగర్!

చిన్నగా జల్లులు పడుతున్నాయి...

రెండ్రోజుల్నుంచి కురిసిన వర్షం మొత్తంగా చిత్తడి చేసి పెట్టే. ఆ రోజు కురుస్తున్న చినుకులు చిరాకేస్తున్నాయి జనాన్ని! అయినాగాని ఎవ్వరూ ఇంట్లో కూర్చోలేదు. ఎవరి బాధ్యతకోసం వాళ్లు ఎగబడుతూ వెళ్తూనే వున్నారు. వస్తూనే వున్నారు!

ఆ నగరానికి దూరంగా ఓ పెద్ద ఇల్లు...

చూడంగానే చెప్పెయ్యొచ్చు — ఆ ఇల్లు ఎవరిదో వున్నోళ్లదే అని! ముచ్చటగా వున్న ఆ ఇంటి కిటికీ దగ్గర నిల్చుని — ఆ తాలూకు గ్రిల్స్ పట్టుకుని బయటకు చూస్తుంది ఒకామె.

ఆ చూపుల్లో ఎవరికోసమో వేచియున్న ఆతృత!

చాలా సేపట్నుంచి చూస్తున్న వెదుకులాట!

లోపల ఇంట్లో ఆమె ఇద్దరు కొడుకులు, కూతురు, భర్త కూర్చుని హాయిగా కబుర్లు చెప్పుకుంటున్నారు.

ఆమె మాత్రం ఆ కబుర్లలోపాలు పంచుకోకుండా ఆ కిటికీదగ్గరే నిల్చుని ఎదురుచూస్తుంది!

తను ఎదురుచూస్తున్న పెద్దకొడుకు వచ్చేవరకు అందర్లా కబుర్లు చెప్పుకోవడం ఆమెకి ఇష్టం వుండదు!

తన కొడుకు రావాలి — ఇంటిల్లిపాదితో కల్సి ముచ్చటగా కబుర్లు చెప్పుకోవాలి!



చిన్న వయసులోనే రాజకీయంలో వున్నాడు కాబట్టి — ముఖ్య పదవినికూడా అప్పచెప్పారు కొడుకుకి. దాంతో రాజకీయం పేర ఎప్పుడూ తిరగడమే అయింది! తను ఇలా రోజూ ఎదురుచూడ్డమే అయింది!

పెద్దకొడుకు రావాలి. అన్నం తినాలి... పెద్దకొడుకురావాలి తన మనసు నవ్వాలి...

పెద్దకొడుకు రావాలి తన కనులు

హర్షించాలి...

అందుకే...!

అలా ఎదురుచూస్తూనే వుందామె.

బయట చీకటి పరచుకోసాగింది.

భానుడు అస్తమించసాగాడు. ప్రకృతి మసకబారసాగింది. అయినా ఆమె అక్కడ్నుంచి కదలలేదు!

అలా నిల్చుని చూస్తున్న ఆమెని భంగపరుస్తూ మధ్యలో రెండో కొడుకు పిలుపు —

''అమ్మా... రావే! అన్నయ్య వస్తాడుగానీ!''

''నువ్వెళ్లరా బాబూ...! నేను వస్తానుగానీ!'' అక్కడ్నుంచి కదలకుండానే సమధానం చెప్పింది.

''అమ్మా... అన్నయ్య పార్టీ మీటింగ్‌కి వెళ్లాడుగా! వచ్చేసరికి లేటవుతుంది నువ్వు రావే...!'' ఆ వెనకే చిన్నకొడుకు పిలుపు.

''చిన్నతండ్రీ... నువ్వెళ్లు! కాసేపు చూసి వస్తానుగానీ!'' తిరిగి చూస్తూ చెప్పింది.

ఆ వెనకే వచ్చి పిలిచింది కూతురుకూడా —

''పెద్ద అన్నయ్య రావడం చిన్న అన్నయ్య చెప్పినట్టు లేటవుతుంది! ఎంత సేపని నిల్చుని ఎదురుచూస్తావ్? రామ్మా...!'' గోముగా పిల్చింది.

''కాసేపు చూసి వస్తానన్నానుగా!'' తిరిగి బయటకు చూస్తూ చెప్పింది.

○ ● ○

చీకటి...

అంతా చీకటి...

త్రాచుపాములాంటి నల్లని రోడ్డు వెంబడి వైట్ అంబాసిడర్ వేగంగా హైదరాబాద్ నుంచి వస్తూ షాద్‌నగర్‌కి సమీపంలో వస్తుంది!

కార్లో మిత్రులతో కలిసి కూర్చుని వున్నాడు ఆమె పెద్దకొడుకు. బ్లాక్ ప్యాంట్‌పై వైట్ షర్ట్ టక్‌చేసి చూడ్డానికి స్మార్ట్‌గా వుండి ఫ్రంట్ సీట్లో విండో ప్రక్కగా కూర్చుని వున్నాడతను.

కారు వేగంగా దూసుకు వస్తుంది!

పైన జల్లులు పడుతూనే వున్నాయి!

అతను అనుకుంటున్నాడు కళ్లుమూసుకుని —

''అమ్మ నా కోసం ఎదురు చూస్తుంటుంది! నేను వెళ్లనిదే అమ్మ పచ్చి మంచినీళ్లయినా ముట్టకుండా నాకోసం ఎదురుచూస్తూ అలాగే వుంటుంది! అందుకోసం తొందరగా ఇల్లు చేరుకోవాలి!''

○ ● ○

''నా బంగారు తండ్రి ఇంకా రాడేంటి?—''

''సాయంకాలంనుంచి ఎదురుచూస్తుంటే, చీకటి పడినా గూడా నా కళ్లల్లో నా కన్నా ఇంకా పడడేంటి...?''

ఆమె ఎదురుచూస్తూ అనుకుంటూనే వుంది!

కదిలే కాలం...

కరిగిపోతున్న క్షణాలు... నిమిషాలు...

గంటలు...

వేచిచూస్తున్న అమ్మ నిరీక్షణ...

అలా అలా సాగుతూనే వుంది!

○ ● ○

కారు షాద్‌నగర్ దాటింది.

"హమ్మయ్య! అమ్మకి దగ్గరగా వచ్చేశాను!" అనుకున్నాడతను.

కారు వేగంగా కదుల్తోంది!

అతడి మనసు అమ్మకోసం తొందరపడుతోంది!

సరిగ్గా...

అలా అనుకున్నప్పుడే...

కారు అనుకోకుండా వెళ్ళి రోడ్డు పక్కగా విల్చునివున్న లారీని ఢీకొట్టింది.

అందరూ త్రుళ్ళిపడ్డారు! అదృష్టవశాత్తు ఎవ్వరికీ ఏమీ కాలేదు!

"దేవుడు మమ్మల్ని కాపాడాడు!" అనుకున్నాడతను.

సరిగ్గా అప్పుడే...

తిరిగి కారు ప్రయాణించడానికి సిద్ధమవుతూ బయలుదేరబోతుంటే మళ్ళీ ఢీకొట్టింది!

ఆ సమయాన అతడు కారు విండోలోంచి తల బయటకి పెట్టడం ఆ రెండవసారి డ్యాష్ ఇచ్చిన బలానికి అందర్లా అతడూ త్రుళ్ళిపడడం — బయటకు వుంచిన మెడ భాగానికి దెబ్బతగలడం — ఆ దెబ్బ శరీరాన్ని బలంగా వీల్చడం — అన్నీ క్షణకాలంలోనే జరిగిపోయాయి!

అప్పుడా నిర్విరామ సమయంలో అతడి పెదిమలు బాధతో ఉచ్ఛరించిన పదాలు..

"అమ్మా...!"

ఎర్రదనంతో పగలంతా ఉడికెత్తించిన సూర్యుడు అసుర సంధ్యవేళ మసకబారినట్టు...

ఉజ్వల భవిష్యత్తుని దృష్టిలో వుంచుకుని

## భళారే... మొరార్జీ!



మొరార్జీ దేశాయ్ 1896వ సంవత్సరం ఫిబ్రవరి 29వ జన్మించారు! అంటే మరోక సంవత్సరంలో ఆయనకు నిండు నూరేళ్ళు నిండుతాయన్నమాట! మరి ఆయన ఆరోగ్య రహస్యమేమిటో తెల్సా! రోజుకు రెండు లీటర్ల పాలను ఏడుసార్లుగా విభజించి తాగుతాడాయన! పాలతోపాటు చాలా ఎక్కువసార్లు కొబ్బరి నీరు కూడా తాగుతారు! ఆయన 'లంచ్'లో పాలు, సీజన్‌లో దొరికే పళ్ళూ, ఓ స్వీటు తీసుకుంటారు! రాత్రి ఏడు గంటలకు సూప్, ఉడికించిన కాయగూరలు తిని ఎనిమిది గంటలకల్లా నిద్రపోతారు! పొటికితోడు ఉదయం లేవగానే ఆయన చేసుకునే యూరిన్ వైద్యం వుండనే వుంది! ఆయన చెప్తున్నదాన్నిబట్టి యూరిన్ వైద్యంతో క్యాన్సర్‌నుకూడా తగ్గించవచ్చునట!

— జూపిటర్

విజేతలా విజయాలు సాధించిన అతను ఆ చీకటివేళ... ఎరుపెక్కిపోయాడు!

మిత్రులంతా క్షేమంగా వున్నారు.

○ ● ○

అక్కడ అమ్మ హృదయంతో ఆమె ఎదురుచూస్తుంది! ఏ విషయమూ తెలీవి ఆమె అమాయకంగా కడుపుతీపికోసం ఆర్ద్రతగా చూస్తుంది! రాబోయే కొడుకు కోసం కళ్లల్లో ఒత్తులు పెట్టుకుని మరీ నిరీక్షిస్తుంది!

ఆమె మనసు అంటుంది.

"నా ఎదురుచూపు పండి రాజాలా నా కొడుకు ఎప్పుడు వస్తాడో?"

నిశ్శబ్దంగా విధి చెప్తోంది.

"కాసేపట్లో నీ కొడుకు వస్తాడు! ప్రేమగా నీ ఒడిలో పడుకునేందుకు కాదు! తీసుకెళ్లిపోయినా నా ఒడిలో నిదురపోవడానికి!"

అప్పుడే తెరిచివున్న గేట్‌లోంచి కారొచ్చింది!

కొండంత ప్రేమతో ఆమె బయటకి పరుగెట్టింది!!

★

